# ఎలా తల్లీ నీతో?

బూచీల భయం నేర్పకపోయినా
చీకటంటే భయం
పడుతూ లేస్తూ నడవగలిగినా
పడిపోతానన్న భయం
కాస్త కాస్త కసిరినా
మరి కాస్త నిర్లక్ష్యం చేసినా
శిక్షగా –
తినిపిస్తేనే గాని తినవు
లాలిస్తేనేగాని మాట్లాడవు
ప్రోత్సహిస్తేనేగాని నడవవు
ఎలా తల్లీ నీతో?

నువ్వు పెరిగే కొద్దీ
బూచీలతోనే బతకాల్సొస్తుంది
చీకట్లోనూ నడవాల్సొస్తుంది
కసుర్లను కడిగేసుకుంటూ
నిర్లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ పోవాల్సుంటుంది.